## 578 కృతజ్ఞతార్పణలు

రా –హిందూస్తాని కన్నడ తా – తి(శజాతి ఏక

నీ ధనము – నీ ఘనము – ప్రభు యేసుదే – నీ దశమ భాగము నీయ – వెనుదీతువా ॥

1. ధరలోన ధనధాన్యముల నీయగా – కరుణించి కాపాడి రక్షింపగా పరలోక నాథుండు నీకీయగా – మరి యేసు కొరకీయ వెనుదీతువా ॥
2. పాడిపంటలు ప్రభువు నీకీయగా – కూడు గుడ్డలు నీకు దయచేయగా వేడంగా ప్రభు యేసు నామంబును – గడువేల ప్రభుకీయ నో క్రైస్తవా ॥
3. వెలుగు నీడలు గాలి వర్షంబులు – కలిగించె ప్రభు నీకు ఉచితంబుగా! వెలిగించ ధరపైని ప్రభు నామము – కలిమికొలది ప్రభున కర్పింపవా ॥
4. కలిగించె సకలంబు సమృద్ధిగా – తొలగించె పలుబాధ భరితంబులు బలియాయె నీ పాపముల కేసువే – చెలువంగ ప్రభుకీయ చింతింతువా ॥

– బొంతా సమూయేలు

## 579 కృతజ్ఞతార్పణల పండుగ

రా –ముఖారి తా – ఆది

ఏది సఖుడ – యేది నీ – మదిని జేసికొనిన ప్రతిన యేది నీవొసంగు కాను – కిదియె తరుణమీయరమ్ము ॥

1. అన్న వస్త్రంబు లిచ్చి – యాలు బిడ్డల ననుగ్రహించి యన్ని వస్తువుల నిచ్చి – యున్న నా కెదురుకాను ॥కేది॥
2. వ్యాధి బాధలొందినపుడు – శోధనంబు లడరినపుడు ఏది యెప్పుడవసరం బది – యొసంగి యాదిరించితి ॥ఏది॥
3. మనసు శాంతిలేక నీవు – మదిని బొగలుచుండ జూచి కనని వినని ప్రేమ జూపి – కనికరించినట్టి ప్రభుని ॥కేది॥
4. పాపమందు పడినాడు – దాపుజేరి నిలుపలేద? కాపరివలె నిన్ను గాచి యోపికతో నడుపలేద ॥ఏది॥
5. ఏమి దాచినావో సఖుడ! – ఏమి తెచ్చినావు నేడు ? నీ మనసు నిండ ప్రేమయున్న – నదియే నాకు వేనవేలు ॥ఏది॥

– చెట్టి భానుమూర్తి



## 580 ప్రథమ ఫలములు

రా –శంకరాభరణము (చాయ : యేసుని ప్రేమను ఏమారకను) తా – ఆది

సార్వజగతికి సంరక్షకుడు –స్వామి యెహోవాయే గాద = ధారుణీ స్థలిని ధనధాన్యములను ౘ – దొలి దానము – తనకీయగరాదా ॥సార్వజగతికి॥

1. ఆదామును ప్రభు ప్రథమ ఫలంబుగ – ఆదర్శముగాౘ మనకిడెగా = ఆది సంభవుని కతి మోదంబున – సేద్య ఫలంబులు – తేవలదా ॥సార్వజగతికి॥
2. కానుకలీయరె మానితులారా – కన్యకుమారుని భజియింపన్ = మానవ పునరుత్థాన మహిమలో – మన ప్రథమ ఫలంబతడౌర ॥సార్వజగతికి॥
3. ఉభయజగాల సర్వోన్నతు డాయనే – శుభకరు డన నొప్పును గాదె = ప్రభుని పేర మీ పరమోత్తమమౌ ప్రథమ ఫలాదులు యిటతేరె ॥సార్వజగతికి॥

–బండారు సుజ్ఞానము

## 581 కోౘత యజమానుౘడు

రా –బిలహరి (చాయ : యేసు నాథ కథా సుధారస మిదిగో) తా –త్రిపుట

కోౘత యజమానుండ స్తోత్రముౘ – గూర్మితో నొనరింతుము = ప్రీతి మీర గ మాదు పొలములు – పెరిగి పండెను గావునౘ ॥కోౘత॥

1. నీదు సేవకులైన వారలు – నిండు మోదముౘ నొందుచు = నీ దయ నొక యే టి గ్రాసము – నీ దినంబున గాంతురు ॥కోౘత॥
2. విత్తుకాలము కోౘతకాలము – విమలమైన తలంపులు = చిత్తమునౘ బుట్టించి మాకతి క్షేమ మొసౘగితి రక్షకా ॥కోౘత॥
3. వేసవిని భువి మేము నాటిన – విత్తనం బతిరమ్యమై = భాసురంబగు పచ్చ మొక్కయి – బయలువడె నిది చిత్రము ॥కోౘత॥
4. జల సమాధిని వెడలి చక్కౘగ – బలముతో నీ గింజలు = బలుౘడు దేవుని శక్తి చేతను – బాగుగను ఫలియించెను ॥గోౘత॥